జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 14-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 483 పేజీలు: 4 వెల : రూ.7





# కల్తీ మద్యంపై.. వైసీపీ పోరుబాట

* నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు
* కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
* తరలివచ్చిన పార్టీ శ్రేణులు
* పలాసలో అల్లుడు టాక్స్ ఏంటని సీదిరి ఆగ్రహం
* కల్తీ మద్యంతో ప్రజల్ని చంపేస్తారా అని నిలదీసిన తిలక్
* నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమలా మార్చారన్న తమ్మినేని

**పలాస, అక్టోబరు 13(వార్త):** కల్తీ మద్యంపై వైసీపీ సోమవారం పోరుబాట పట్టింది. నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు చేపట్టింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. పోలీసు ఆంక్షలు ఉన్నప్పటికీ బెదరకుండా పెద్ద ఎత్తున వైసీపీ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి కదలివచ్చారు. శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో వైసీపీ శ్రేణులు పోరుబాట కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు పలాస కాశీబుగ్గలో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస లాడ్జి జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. సీఎం



డౌన్.. డౌన్, కల్తీ మద్యం విక్రయాలు అరికట్టాలి' అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కల్తీ మద్యం సూత్రధారి అధికార పార్టీ ఎమ్మెల్యే అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పెద్దలే మద్యం సూత్రధారులని అన్నారు. టీడీపీ నాయులు మద్యం షాపులు నిర్వహిస్తూ కల్తీ మద్యం విక్రయిస్తున్నారని, వీటిని తాగి ప్రజలు చనిపోతుంటే డిప్యూటీ సీఎం నోరు మెదపరేం అని ప్రశ్నించారు. అడ్డగోలు పర్మిట్ రూమ్‌లతో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పలాసలో అల్లుడి ట్యాక్స్ ఏంటని ప్రశ్నించారు. ఓ టీడీపీ నేత ఆధ్వర్యంలోనే మద్యం షాపులు నడుస్తున్నాయని, అదను ఎంఆర్‌పీ మీద రూ.10లు అదనపు వడ్డన చేస్తున్నాడన్నారు.

అనంతరం కాశీబుగ్గలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామచంద్ర కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీదిరి శ్రీదేవి, సుజాత పండా, పాలిన శ్రావణి, బోర చంద్రకళ, సేనాపతి దివ్య, బల్ల ఉషారాణి, జల్లు ఉషారాణి, హేమావతి, లలిత, శిస్టు గోపి, బోర కృష్ణారావు, బత్తిన హేమేశ్వరరావు, బడగల బాలచంద్రుడు, డొక్కరి దానయ్య, అగ్గున్న సూర్యారావు, దల్లి జానకి రెడ్డి, దువ్వాడ రవికుమార్, బమ్మిడి దుర్యోధన రావు, బెల్లాల శ్రీనివాసరావు, గుజ్జు జోగారావు, పాలిన శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ మద్యంతో ప్రజల్ని చంపేస్తారా: తిలక్

**టెక్కలి:** కల్తీ మద్యంతో ప్రజలను చంపేస్తారా అంటూ వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ నిలదీశారు. టెక్కలిలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. నకిలీ మద్యంను అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని, సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యేను సుమారు ఆరు కోట్ల విలువ చేసే నకిలీ మద్యం చేయడం దారుణమన్నారు. శ్రీకాకుళం జిల్లాలోనే ఎక్కువ మద్యం కేసులు టెక్కలి నియోజక వర్గంలోనే నమోదయ్యాయని తెలిపారు. కింజరాపు కుటుంబం కనుసన్నల్లో వెయ్యికి పైగా బెల్టు షాపులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు చాందిని, టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి , నాలుగు మండలాల మహిళా అధ్యక్షులు మెట్ట ఈశ్వరమ్మ, పోలాకి లక్ష్మీ, దుబ్బ వెంకటరావు, హేమసుందర్ రాజు, సత్తారు సత్యం, ఎర్ర చక్రవర్తి, కోత సతీష్, నూక సత్యరాజు, తమన్నగారి కిరణ్, గురునాద్ యాదవ్, పోలాకి మోహన్, వెంకటేశ్వరనాయుడు, బుడ్డ మోహనరెడ్డి, పేడాడ రమేష్, వాకాడ శ్రీధర్ రెడ్డి, చిన్ని జోగారా వు, కర్ణిక జీవన్, అంబోడి విష్ణు, జనార్ధన్ రెడ్డి, యస్.



వినోద్, మార్పు నాగభూషనరావు, పంగ రామయ్య, పేడాడ వెంకటరావు, ఆట్ల రాహుల్, బందపల్లి రాకేష్, ఫాల్గుణరావు, నీలకంఠం, దక్క రామక్రిష్ణ, బొడ్డు అప్పన్న, మెండ తాతయ్య, శివారెడ్డి, బర్ల కార్తీక్, బొమ్మాళి గున్నయ్య, దివ్వెల పోలయ్య, దల్లి లోకేష్ , కాళ్ళ సంజీవ్, పొన్నాడ మోహన్, బొడ్డు చెంచులు, గుంట సోమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమలా మార్చేశారు: తమ్మినేని

**ఇచ్ఛాపురం:** రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమలా మార్చేశారని వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఇచ్ఛాపురం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నియోజకవర్గ పరిశీలకులు దుంపల లక్ష్మణరావు, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్‌తో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కల్తీ మద్యం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎక్సైజ్ అధికారి పి.దుర్గాప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ జాయింట్ కార్యదర్శి పూడి నీలాచలం, ఎంపిపిలు నిమ్మన దాసు, బోర పుష్ప, పైల దేవదాసు రెడ్డి, మునిసిపల్



చైర్పర్సన్ పిలక రాజ్యలక్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాభాల స్వర్ణమణి, జడ్పీటీసీ ప్రతినిధులు ఉప్పాడ రాజారెడ్డి, ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, నాయకులు రాంపత్ని చిట్టిబాబు, పత్రి అవినాష్, నర్తు శివాజీ, పూడి నేతాజీ, భాస్కరరావు, బర్ల నాగభూషణ్, కాళ్ల సత్యం, జల్లు యుగంధర్, పిలక సంతు, సల్లా దేవరాజు, పొన్నపువ్వుల తేజేశ్వరరావు, ప్రదీప్ శామ్యూల్, పరపతి కోటి, నీలాపు ఢిల్లీ, టెంక లోకేష్, బుద్దేపు త్రినాథ్, బచ్చు జగన్, రాంజీ, కారంగి మోహనరావు, పూడి లక్ష్మణరావు, ధర్మ, సనపల కృష్ణారావు, ఎన్ని అశోక్, లోపింటి దీనబంధు రెడ్డి, దుక్క ధనలక్ష్మి, సాడి గురుమూర్తి, ఇసురు యాదవరెడ్డి, ఇసురు పరశురాము, కుందేసి ప్రియ, దుర్గాశి ధర్మారావు, లడ్డు కేసవపాత్రో, కొనపల సురేష్, మద్దు వెంకటరావు, ప్రవీణ్, జయరాం, గుమ్మడి రామ్ దాస్, సుగ్గు ప్రేమకుమార్, పిరియా ఆనంద్, బొండాడ మహేష్, డొక్కరి బలరాం, సాలిన ఢిల్లీ, చాట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జీఎస్టీపై అవగాహన




**సోంపేట, అక్టోబరు 13(వార్త):** జీఎస్టీ 2.0 కార్యక్రమం పై పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలో భాగంగా అనేక రకాలైన వస్తువులపై తగ్గించిన జిఎస్టి భారం తదితర అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎం కామేశ్వరరావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ ప్రిన్సిపాల్ మోహన్ రావు, రిసోర్స్ మెంబర్స్ విశ్వేశ్వరరావు, రామి నాయుడు వెంకట్రావు రజనీకుమారి పంచాయతీ కార్యదర్శి శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటాం

**-మాజీ మంత్రికి టీడీపీ నాయకుల సవాల్**



**పలాస, అక్టోబరు 13(వార్త):** మద్యం కల్తీ జరుగుతోందని నిరూపిస్తే తాము శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకోవడమే కాకుండా సంబంధిత షాపుల యజమానులతో గుండు కొట్టించుకుంటామని, లేకుంటే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పై వన్నీ చేయగలరా అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు సవాళ్లు విసిరారు. సోమవారం సాయంత్రం ఏపీట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు స్వగృహంలో తెదేపా నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైకాపా నేత అప్పలరాజు మహిళలతో కలసి కల్తీ మద్యం, మద్యంపై రూ.10 అదనపు అమ్మకాలపై ఆందోళన చేసిన నేపథ్యంలో టీడీపీ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కౌంటర్ ఇచ్చారు. వజ్జ బాబూరావు మాట్లాడుతు మాజీ మంత్రి తెలిసీతెలయని మాటలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. కల్తీ అనేది వైకాపా నుంచి పుట్టుకు వచ్చిందని, ఐదేళ్లలో నాశిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు హరించారని, వారికి కల్తీ అనే మాటలు ఆడే హక్కు లేదన్నారు. పలాస నియోజకవర్గంలో ఆయనకు టిక్కెట్ ఇవ్వడానికి ఒకవర్గం వైకాపా నాయకులు బలంగా పనిచేస్తుంటే, దీనినుంచి బయట పడడానికి కుటుంబంలో ఉన్న మహిళలను రోడ్డుకు ఈడ్చారన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఆమె భర్తపై నిందలు వేయడం తగదని, ఫ్లైఓవర్ బ్రిడ్జి, కేంద్రీయ విద్యాలయం, వంశధార నీరు మంత్రిగా పనిచేసిన సమయములో ఎందుకు తీసుకురాలేకపోయారని, అభివృద్ధిని ఓర్వలేకే వారిపై నిందలు వేస్తున్నారన్నారని మండి పడ్డారు. రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావుయాదవ్ మాట్లాడుతు ఎమ్మెల్యే దంపతులపై నోరుపారేసుకుంటే ప్రజలు తగురీతిలో బుద్ధి చెబుతారని, ఇప్పటికే 40 వేలకు పైగా మెజార్టీ ఇచ్చిన ప్రజలు అబద్దపు మాట్లాడితే అప్పలరాజును నియోజకవర్గం నుంచి సాగనంపుతారని స్పష్టం చేసారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి కృష్ణారావు మాట్లాడుతు అప్పలరాజు వాఖ్యలు చేసేటప్పుడు మంచిచెడు ఆలోచించాలని, ఇప్పటికే ప్రజలు తగురీతిలో బుద్ధి చె ప్పారని, ఇక పుట్టగతులు ఉండవన్నారు. ఎఎంసి ఈ సమావేశంలోచైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, కార్యదర్శి సప్ప నవీన్, ఎం.నరేంద్ర(చిన్ని), జోగ మల్లేశ్వరరావు మాట్లాడుతు నకిలీ మధ్యంకు ఆధ్యులు మీ పార్టీ నాయకుడేనని, నకిలీ మధ్యంపై వైకాపా పాలనలో ధర్నాలు చేసిఉంటే ప్రజలు హర్షించిఉండేవరన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు యవ్వారి మోహనరావు, చంద్రశేఖర్ త్యాడి, దడియాల నర్సింహులు, నాబిలి శ్రీనివాస్, కుమ్మరి అత్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యులు కండి



**సరుబుజ్జిలి, అక్టోబరు 13(వార్త):** సరుబుజ్జిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలు, గ్రామీణ మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపిడిఓ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## శరవేగంగా నీటి ట్యాంకుల నిర్మాణాలు



**వీరఘట్టం, అక్టోబరు 13(వార్త):** ఆరు గిరిజన గ్రామాల్లో నూతనంగా మంచినీటి ట్యాంకులు నిర్మాణాలు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ డి.కావ్యశ్రీ పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అచ్చెపువలస, మూలలంక గ్రామాల్లో ట్యాంకుల స్లాబ్లు కూడా పూర్తయ్యాయి. సింధునగరం, గాదెలంక, చిన్నగోర కాలనీ, బట్టిమానుగూడ గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి. ఒక్కొక్క ట్యాంకు 10000 లీ. కెపాసిటీ ఉండగా, ఒక్కొక్క ట్యాంక్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ఏఈ కావ్య శ్రీ తెలిపారు. ఈ మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితే గిరిజనులకు తాగునీటి కష్టాలు తప్పినట్లే మరి.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నవీన్




**శ్రీకాకుళం టౌన్, అక్టోబరు 13(వార్త):** అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాకుళం నగరానికి చెందిన తైక్వాండో నవీన్ ను హైదరాబాద్ లోని పార్క్ హయాత్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్‌ను జిల్లాలో తైక్వాండో నవీన్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సినిమా ప్రమోషన్లు, విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా రక్త, నేత్రదాన శిబిరాలు తో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయిలో నవీన్ గుర్తింపు పొందారు.

నవీన్ కి ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నిర్మాత బన్నీ వాసు కలసి నియామక పత్రాన్ని అందజేసారు. నవీన్‌ను అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను అభినందించారు. చిరంజీవి యువత ఉత్తరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్, మెగా ఫ్యామిలీ అభిమానులు మజ్జి గౌతమ్ , జోగిపాటి వంశీ, గొర్లె కిరణ్ ,కిరణ్ రెడ్డి , మోహన్, గుజ్జులా తేజ ,పెయ్యల చంటీ, కెల్ల గిరి ,శీర రాజు, పంకు మురళి తదితరులు అభినందనలు తెలియజేసారు.

## కొత్తూరు తహశీల్దార్‌పై దాడి అమానుషం

**వీరఘట్టం, అక్టోబరు 13(వార్త):** కొత్తూరు తహశీల్దార్ బాలకృష్ణ పై ఒక మహిళ దౌర్జన్యం చేయడం అమానుషమని ఎన్జీవో డివిజన్ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్ప నాదం, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శి రంగాచారి, పైల ఈశ్వరరావు లు అన్నారు బాధ్యతగా పనిచేస్తున్న ఉద్యోగిపై ప్రభుత్వ కార్యాలయంలోని దౌర్జన్యానికి దిగడం అన్యాయమని వారన్నారు. దాడి చేసిన మహిళతో పాటు దాడిని చేయించడానికి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు .మహిళ దాడి చేయడమే కాకుండా తహశీల్దార్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు .ఉద్యోగులపై ఇలాంటి దాడులు చేస్తే ఊరుకునేది లేదని, ఆందోళనకు కూడా సిద్ధపడతామని వారు హెచ్చరించారు.

## మహిళా సంఘాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**మందస, అక్టోబరు 13(వార్త):** మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అందరికీ అర్థమయినట్లు వివరించాల్సిన బాధ్యతను ఎవరూ విస్మరించకుండా చిత్త శుద్ధితో పనిచేస్తే ప్రభుత్వం మీ వెంట ఉంటుందని తెలుగు దేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం ఏపీఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్,లు చదువుకున్న పిల్లలందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, శ్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం, ఆటో డ్రైవర్ల సేవలో మన ప్రభుత్వం కార్యక్రమం కు నిధుల మంజూరు తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మన పలాస నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌతు శిరీషమ్మ ఆధ్వర్యంలో పార్టీలుకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందరికీ అందుబాటులోనికి వచ్చేటట్లు పనిచేస్తున్నామని వివరించారు. ఏపీఎం కూర్మారావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రతి మహిళ ఎంటర్ప్రెనర్ గా తయారవ్వాలనే ఉద్దేశంతో మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన అన్ని రకాల రుణాల మంజూరులో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలతో పనిచేస్తున్న వి.వో.ఏ.లకు గతంలో విధించిన కాలపరిమితి సర్కులర్ జీవోను కూడా రద్దు చేసినందున పాలాభిషేకం కంటే పట్టుదలతో మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృతజ్ఞతతో పనిచేయవలసిన బాధ్యత వివో ఏ లందరి పైన ఉందని తెలిపారు. మందస పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న కార్యక్రమాలు, మహిళా సంఘాల పొదుపులు, అప్పుల వివరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో అన్ని వర్గాలకు అర్థమైనట్లు వివరించవలసిన బాధ్యతను మండలంలో గల వివోఏలు అందరూ గ్రామ సంఘాల్లో తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రతినిధులు, వెలుగు సిబ్బంది, వివోఏ పాల్గొన్నారు.

## హేమబాబుకు పలువురి పరామర్శ



**మందస, అక్టోబరు 13(వార్త):** తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గ నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్, వజ్రపుకొత్తూరు మండలంలోని గుల్లలపాడు సర్పంచ్ దువ్వాడ హేమబాబుచౌదరి తండ్రి జగ్గు చౌదరి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకుని తెలుగుదేశం పార్టీ మందస మండల నాయకులు దువ్వాడ హేమబాబుచౌదరిని పరామర్శించారు. జగ్గుచౌదరి మృతికి సంతాపం తెలిపారు. జగ్గుచౌదరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి, ఆయన పవిత్రమైన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో టీడీపీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, మందస పీఏసీఎస్ ఛైర్మన్ తమిరియా భాస్కరరావు, కొత్ర వైకుంటరావు, ముంజేటి చంద్రశేఖర్, ఔగాన ఈశ్వరరావు ఉన్నారు.

**పలాస, అక్టోబరు 13(వార్త):** దువ్వాడ హేమబాబు చౌదరి తండ్రి దువ్వాడ జగ్గు చౌదరి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం ఆయనను దువ్వాడ శ్రీధర్ బాబా, హనుమంతు మురళి,దువ్వాడ నవీన్ చౌదరి, హనుమంతు శివ కుమార్, చాపర వినోద్ పరామర్శించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని షిరిడి సాయిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



**వీరఘట్టం, అక్టోబరు 13(వార్త):** స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖాధికారి డి.గౌరు నాయుడు, ఐ సి డి ఎస్ పిఓ పి.రంగలక్ష్మి పాల్గొని మాట్లాడారు అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్నటువంటి విద్యార్థిలందరికీ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. లింగ వివక్షత ఉండకూడదని, సమానత్వం పాటించాలని అన్నారు బాలికలే ముందంజ ఉండే రోజునే మహిళా సాధికారిక అవుతుందని, అలాగే బాలికలకు బేటి బచావో – బేటి పడావో బాలికలందరూ రక్షించబడా లన్నారు బాలికల అందరూ అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. – పలు పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో లీగల్ కంట్రోల్ ఆఫీసర్ పి.శ్రీధర్ ప్రధానోపాధ్యాయులు కె. పి. నాగమణి, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు మండలంలో ఉన్నటువంటి సచివాలయ మహిళా సంరక్షణ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 90 మంది నూతన ఉపాధ్యాయుల రాక

**ఇచ్ఛాపురం, అక్టోబరు13(వార్త):** ఇచ్ఛాపురం మండలానికి 90 మంది నూతన ఉపాధ్యాయులను కేటాయించారు. వీరిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 37 మంది, ఉన్నత పాఠశాలల్లో 49 మంది, క్లస్టర్ పరిధిలో నలుగురు ఉపాధ్యాయులు సోమవారం విధుల్లో చేరారు. నూతన ఉపాధ్యాయులకు ఇరువురి ఎంఈఓలు అప్పారావు, విశ్వనాధ్ పాఠశాల నిర్వహణ తరగతులు నిర్వహణపైన విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాల బలోపే తానికి నూతన ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ బోధన మెరుగైన ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను సూచించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది రవికుమార్, దేవరాజు, సోమేశ్వర రావు, సత్యనారాయణ, మోహనరావు, గణేష్, తులసీరావు, సూర్యం, రాంబాబు పాల్గొన్నారు.





## ఉత్సాహంగా కోటి సంతకాల సేకరణ

**సోంపేట, అక్టోబరు 13(వార్త):** రాష్ట్రంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం తయారీ విక్రయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష వైసిపి అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు కోటికి సంతకాల సేకరణ ఇచ్ఛాపురం నియోజకవర్గం లో వైసిపి ఇన్చార్జ్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి సోంపేట మండలం సుంకిడి పంచాయతీలో వైసీపీ మండల కన్వీనర్, సుంకిడి సర్పంచ్ భాస్కరరావు నేతృత్వంలో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విజయతోపాటు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన పూర్తిగా దోపిడీమయం అయిందని ఘాటుగా విమర్శించారు. ఇష్టారాజ్యంగా అనేక జిల్లాల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రాలను కుటీర పరిశ్రమలుగా టిడిపి నేతల ఆధ్వర్యంలో దర్జాగా నిర్వహిస్తూ అదే మద్యాన్ని లైసెన్సుడ్ షాపుల ద్వారా బెల్ట్ షాపుల ద్వారా విపరీతంగా విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఈ అవినీతి బాగోతాన్ని రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రజలు మద్దతుగా నిలిచి సంతకాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు బతకల మోహన్రావు, రౌతు విశ్వనాథం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మాణాలను పరిశీలించిన టీడీపీ నాయకులు



**ఇచ్ఛాపురం, అక్టోబరు13(వార్త):** ఇచ్ఛాపురం మండలం భూర్జాపాడు, డొంకురు గ్రామాల వద్ద నిర్మాణం జరుగు తున్న రెండు వంతెనలు పనులు ను మాజీ ఎంపీపీ దక్కతఢిల్లీరావు , డి లోకేష్, కె.నరేంద్ర రెడ్డి, సూర్యనారాయణ,దున్న కుర్మారావు, శివంగి గణపతి, పులకలశ్రీనివాస్, సి. హెచ్ గురుమూర్తి, రామారావు,తదితరులు పరిశీలించారు.

## 108లో ప్రసవించిన గర్భిణి



**సారవకోట, అక్టోబరు13(వార్త):** ప్రసవవేదనతో బాధపడుతూ ఓ గర్భిణీ 108లో బిడ్డకు జన్మనిచ్చింది. సవరమాలువ గ్రామానికి గర్భిణీ లలితకు ఆదివారం పురిటి నొప్పులొచ్చాయి. కుటుంబీకులు అంబులెన్స్‌లో పాతపట్నం ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా వైద్యులు రిమ్స్‌కు రిఫర్ చేశారు. శ్రీకాకుళానికి వెళుతుండగా జమ్మూ జంక్షన్ వద్ద 108లో బిడ్డను ప్రసవించింది. తల్లీ, శిశువు క్షేమంగా ఉన్నారని సిబ్బంది చెప్పారు.

## పట్టా ఉన్న పథకం అందలేదు!

**- రైతులకు అందని 'అన్నదాత 'సహాయం**

**- కలెక్టర్ గ్రీవెన్స్‌లో రామారావు ఫిర్యాదు**

**సోంపేట/ కంచిలి, అక్టోబరు13(వార్త):** అన్నదాత సుఖీభవ పథకం కింద అనేకమంది రైతులకు కంచిలి మండలంలో సహాయం అందక లబోదిబోమంటున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా సొంత భూములకు సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లు కలిగి ఉన్న రైతులకు సైతం చాలా మందికి ప్రభుత్వ సహాయం అందకపోవడంతో వారు పడుతున్న వేదన అంతా అంతా కాదు. ఈ పరిస్థితుల్లో అప్పట్నుంచి గ్రామ సచివాలయాలు చుట్టూ, మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అధికారుల తీరుతో విసుగెత్తిపోయిన రైతులు చివరకు టిడిపి సీనియర్ నేత, మండల టిడిపి అధ్యక్షుడు మాదిరి రామారావు వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటున్నారు. ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించేందుకు ఆయన తన సాయశక్తుల ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం శ్రీకాకుళం లో జరిగిన కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమంలో మాదిన రామారావు పలువు రైతులతో కలిసి వెళ్లి ఫిర్యాదులు అందజేశారు. అర్హులైన రైతులందరికీ వెంటనే న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు టిడిపి నేతలు హరిబాబు, భాస్కరరావు తదితరులు ఉన్నారు.



## మహిళల ఆరోగ్యంతోనే బలమైన కుటుంబాలు

**జలుమూరు, అక్టోబరు13(వార్త):** ఆరోగ్యవంతమైన, బలమైన సమాజ నిర్మాణం పౌష్టికాహారంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జలుమూరు మండలం, చల్లవానిపేట సచివాలయంలో సారవకోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించి, చిన్నారులకు అన్నప్రాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి గర్భం నుంచే పునాది జరగాలన్నారు. తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోగలిగితే తమ సంతానం కూడా బలంగా, దృఢంగా, ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. తక్కువ ఖర్చుతో లభించే కాయగూరలు, ఆకుకూరల ద్వారా కూడా పౌష్టికాహారం లభిస్తుందని గుర్తు చేశారు. వాటిలో అద్భుతమైన పోషక విలువలు, శరీరానికి అవసరమైన విటమిన్లు, ఇతర ఖనజాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. శారీరక శ్రమతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేసినవారు అవుతారన్నారు. అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ సొమ్ము వృధా చేసుకోవడం కంటే మంచి



పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి సచివాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ దుంగ స్వామిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, సర్పంచ్లు పంచిరెడ్డి రామచంద్రరావు, బగ్గు గోవిందరావు, జుత్తు అప్పలనాయుడు, నక్క రమేష్, ఎంపీటీసీ సభ్యుల గుండ రామకృష్ణ, మునుకోటి రాంబాబు, వంశీ ప్రియ, పర్యవేక్షకులు సుజాత, సీతా రత్నం, పద్మావతి, మనోహరి సారవకోట, జలుమూరు మండలం అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, చల్లవానిపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు




**పలాస, అక్టోబరు 13(వార్త):** జీఎస్టి తగ్గింపు వలన అన్నీ వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సూపర్ జీఎస్టి-సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి కాశీబుగ్గ పెట్రోలు బంకు ఐలవ్ పలాస బొమ్మ వరకూ ర్యాలీ నిర్వహిం - చారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా, సచివాలయం, మున్సిపల్ సిబ్బందితో పాటు ట్రేడర్లతో అవగాహన సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతు అన్న రకాల వినియోగ వస్తువులపై కేంద్రం జీఎస్టి తగ్గించిందని, దీనివల్ల ధరలన్నీ అదుపులో ఉండడంతో పాటు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కొనుగోలుశక్తి పెరుగుతుందన్నారు. తగ్గిన జీఎస్టి ధరలు సంబంధిత షాపుల వద్ద బోర్డులు వ్రేళాడదీయాలని ఈ సందర్భంగా కోరారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తీసుకోవాలని, తగ్గించిన ధరలకు అదనంగా అమ్మకాలు చేస్తే తక్షణం ఫిర్యాదు చేయాలన్నారు. జీఎస్ట తగ్గించడం వల్ల అమ్మకాలు పెరిగి ప్రభుత్వంనకు ఆదాయం అదనంగా వస్తుందనే ధీమా వ్యక్తం చేసారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి లొడగల కామేశ్వరరావుయాదవ్, ఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పీర కట్ల విఠల్రావు, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, దువ్వాడ శ్రీకాంత్, జోగ మల్లి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ పురంలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**మందస, అక్టోబరు 13(వార్త):** భైరిసారంగపురంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా జరిగింది. ఐసీడీఎస్ మందస ప్రోజెక్ట్ పరిధిలో మఖరజోల సెక్టారులో గల బీఎస్ పురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11వ తేదిన జరిగే అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవం ప్రకటించిందని వక్తలు అన్నారు. మహిళల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసిన రూజ్విల్ట్ పుట్టిన రోజున అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా గుర్తించిందన్నారు. విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు. వైద్య సంరక్షణ, రక్షణ, సంరక్షణ, హింస,




బాల్యవివాహాలు, చట్టాలు వీటిపై అవగాహన కల్పించారు. బాల బాలికలకు నేటి సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు, నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన, వారి ఆరోగ్యం, నాణ్యమైన విద్య, పరిశుభ్రత, పోషకాహరం, రుతుక్రమము, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బేడ్ టచ్, వివాహ వయస్సు, చైల్డ్ హెల్ప్ లైన్, 1098, మహిళా సంరక్షణ కొరకు 112నెంబర్ లపై వివరించారు. అనంతరం పోటీలో గెలుపొందిన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం టీడీఎస్ ప్రసాదరావు, ఉపాధ్యాయురాలు కుమారి, సిబ్బంది, సూపర్ వైజర్ రాజేశ్వరి, అంగన్ వాడీ కార్యకర్తలు రోహిణమ్మ, పార్వతి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర స్నాన ఘట్టాలు శుభ్రపరచాలి



**జలుమూరు, అక్టోబరు13(వార్త):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం పరిసరాలు కార్తీక మాసాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమవుతున్న వేళ, వంశధార నది తీరంలోని స్నాన ఘట్టాలు చెత్త, మురికి కుప్పలతో నిండిపోవడం భక్తుల ఆందోళనకు కారణమైంది.

కార్తీక మాసానికి ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉండగా, స్నాన ఘట్టాల శుభ్రతపై అధికారులు ఇప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి సంవత్సరం వేలాదిమంది భక్తులు ఈ పవిత్ర క్షేత్రానికి చేరుకుని వంశధార నదిలో స్నానమాచరించి, శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకుంటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఘట్టాల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాలు, పూడిక, దుర్వాసనలు భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని అర్చకులు, గ్రామస్తులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారి తక్షణం జోక్యం చేసుకుని ఆరు స్నాన ఘట్టాలను శుభ్రపరచి, రేవులను పునరుద్ధరించాలని శ్రీ శ్రీముఖలింగేశ్వర దేవస్థానం అర్చక సంఘం (2023) వ్యవస్థాపక అధ్యక్షులు నాయుడుగారి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## డాక్టర్లకు పారా మెడికల్ సిబ్బంది మద్దతు

**వీరఘట్టం, అక్టోబరు 13(వార్త):** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు కు మద్దతు తెలిపారు వీరఘట్టం పి హెచ్ సి పారామెడికల్ సిబ్బంది .తమ హక్కుల కోసం వైద్యులు విజయవాడ లో ధర్నా చౌక్ లో చేస్తున్నట్టువంటి న్యాయ పోరాటానికి మద్దతుగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పారామెడికల్ స్టాఫ్ అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క మద్దతును తెలిపారు. ఫోటో 2 నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న పారామెడికల్ సిబ్బంది



# నకిలీ మద్యం కేసును నీరుగార్చే ప్రయత్నాలు

**-చంద్రబాబు ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ ఆగ్రహం**

**-నరసన్నపేట ఎక్సైజ్ కార్యాలయం ఎదుట**

**ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిరసన**

**నరసన్నపేట, అక్టోబరు13(వార్త):** నకిలీ మద్యం కేసును నీరుగార్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.

మొక్కుబడి అరెస్టులు, బుకాయింపులతోనే గత కొన్ని రోజులుగా కాలయాపన జరుగుతోందని విమర్శించారు. సీబీఐ విచారణ జరిగితే చంద్రబాబు వాటాల వివరాలు బహిర్గతం అవుతాయని భయంతో కేసును దారి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలపై సోమవారం ు




నరసన్నపేట పట్టణంలోని తిరుమల వీధిలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఎదుట డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీలు జడ్పిటిసిలు రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ, మండలాల , అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కంచిలికి 34మంది కొత్త ఉపాధ్యాయులు

**సోంపేట/ కంచిలి, అక్టోబరు13(వార్త):** డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ అవకాశాలను అందిపుచ్చుకున్న వారిలో కంచిలి మండలానికి ప్రభుత్వం 34 మందిని కేటాయించినట్లు మండల విద్యాశాఖ అధికారులు సప్పటి శివరాం ప్రసాద్, కే చిట్టిబాబు సోమవారం తెలిపారు. కొత్తగా కొలువులు సాధించిన వీరికి సోమవారం జాయినింగ్ ఆర్డర్లు ఎంఈవోలు అందజేశారు. ఈ మేరకు వివిధ యాజమాన్యాలకు చెందిన పాఠశాలల్లో కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. కొత్త ఉపాధ్యాయులకు ఎంఈవోలు శుభాకాంక్షలు తెలిపారు.

## నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణం



**నరసన్నపేట, అక్టోబరు13(వార్త):** నరసన్నపేటలోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారులు జలమయం అయ్యాయి. సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు ఈ దుస్థితి నెలకొందని అధికారులు తెలిపారు. సుమారు ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో పాటు ఈ పరిస్థితి నెలకొంది. వర్షం నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఎంపీడీవో, వెలుగు, ఉపాధి హామీ కార్యాలయాల ఆవరణమంతా నీరు చేరింది. సిబ్బందితో పాటు లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు.

# జీఎస్టీ ధరల తగ్గింపుపై అవగాహన ఉండాలి



**కోటబొమ్మాళి, అక్టోబరు 13 (వార్త):** కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు భాగంగా తీసుకువచ్చిన జి ఎస్ టి 2.0 ధరల భారం తగ్గింపు పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయం నవుంచి సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ 2.0 పన్ను సంస్కారణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తద్వారా సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జీఎస్టి నాలుగు స్లాబ్ నుంచి రెండు స్లాబ్ లకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూరేలా 99 శాతం వస్తువులను ఐదు శాతంస్లాబు పరిధిలోకి చేర్చారని, ఆరోగ్య భీమా పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. జి ఎస్ టి ధరల తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాణిజ్య శాఖ, పరిశ్రమల శాఖ సహకారంతో ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ అధికారి ఆర్. రాధాకుమారి, వెలుగు ఏపీఎం సూర్యానారాయణ, ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్, క్షేత్రసహాయకులు, సచివాలయ కార్యదర్శులు డి.బాలక్రిష్ణ, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన



**జలుమూరు, అక్టోబరు13(వార్త):** చల్లవానిపేటలోని ప్రవేట్ పాఠశాలలో శక్తియాప్పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. శక్తి టీం 4 ఆధ్వర్యంలో విద్యార్థులకు యాప్ ఉపయోగాలను తెలియజేశారు. శక్తి యాప్లోని టోల్ ఫ్రీ నంబర్లు 112,1098, 101, 108, 1973 పని చేయు విధానాన్ని విద్యార్థులకు చెప్పారు. గుడ్, బ్యాడ్ టచ్లపై అవగాహన కల్పించారు. శక్తి టీం ఇన్ఛార్జి గిరిధర్, జీఎంఎస్ శివకుమారి పాఠశాల హెచ్ఎం పాల్గొన్నారు.

# ఆర్.కరాపాడు రోడ్డుకు అడ్డంగా వేసిన రైల్వే ఫెన్సింగ్ ఆపండి

**ఇచ్ఛాపురం, అక్టోబరు13(వార్త):** కవిటి మండలంలో ఆర్ కరాపాడు గ్రామానికి జాతీయ రహదారి పక్కనుండి. కరాపాడు గ్రామానికి వెళ్లే రోడ్డుకు సగానికి మధ్యలో రైల్వే స్థలం ఉండడం తో ఇనుము కంచితో ఫెన్సింగ్ వేయడం వలన రోడ్డు మూత బడిపోతుందని జెడ్ అర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రంగా రౌలో చెప్పారు. సదరు గ్రామానికి ఒకే రోడ్డు మార్గం కావడం వలన రాకపోకలకు ఆటోలు, ట్రాక్టర్లు, లారీలకు అంతరాయం ఏర్పాడుతుందని. ఏదైనా గ్రామంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే అంబులెన్స్ కూడా రావడానికి రోడ్డు మార్గం లేదని, మరియు లారీ కూడా గ్రామంలోనికి రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఅన్నారు. పై రోడ్డు ఇబ్బందులను రైల్వే ఇన్స్పెక్టర్ ఆల్ వర్క్స్ ఎస్ ఎన్ పండా పలాస కి వినతి పత్రం అందజేశారు . పనులను తాత్కాలికంగా కొన్నిరోజులు ఆపి పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారని శ్రీనివాస్ రౌలో తెలియచేశారు. పై సమస్యను కింజరపు రామ్మోహన్ నాయుడు (కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి )దృష్టికి అశోక్ బాబు (ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే) దృష్టికి తీసుకుని వెళ్లి పై రైల్వే అధికారులతో మాట్లాడి సమస్యను



పరిష్కరించమని కోరారు. ఈ కార్యక్రమంలో బుగత వాసు సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బొంతు పీహెచ్‌సీ ఆవరణలో కంటి వైద్య శిబిరం



**సారవకోట, అక్టోబర్ 13 (వార్త):** బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో సోమవారం చిన్నాల రామసత్య నారాయణ ఛారిటబుల్ ట్రస్ట్, విజయంబిక యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ జన్ని సంధ్యారాణి ప్రారంభించగా ఎంపీటీసీ విజయ్ కుమారి పలువురు నేతలు శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ ట్రస్ట్ అధ్యక్షుడు మురళి, ఆనందరావు ఫౌండేషన్ సిబ్బంది స్థానిక నేతలు ఉన్నారు.

## మౌలిక వసతులు సంతృప్తికరం

**- పలాస బాలసదనములో ఆకస్మిక తనిఖీలు**

**పలాస, అక్టోబరు 13(వార్త):** పలాస బాల సదనంలో మౌలిక వసతులు సంతృప్తి కరంగా ఉన్నాయని డిసిపిఓ రమణ అన్నారు. సోమవారం పలాస బాల సదనంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోజనం ఎలా ఉందని, మీకు ఎవరు రావలసిన వస్తువులు వస్తున్నాయా లేదా అని ప్రశ్నించారు. పిల్లలు ముక్తకంఠంతో బాగున్నాయని చెప్పారు. భోజనం శాలా, విద్యార్థులు పడుకున్న ప్రదేశాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, పలు ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఉమా మహేశ్వరి, పిఓ మల్లేశ్, బాలసదనం ఇంచార్జ్ లత, బాల సదనం ఎఫ్ఎసి సూపరింటెండెంట్ సునంద, బాలసదనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్య నిరోధక కమిటీల ఏర్పాటు



**నరసన్నపేట, అక్టోబరు13(వార్త):** పంచాయతీలలో మాదకద్రవ్య వినియోగ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని ఐసీడీఎస్ సహాయ ప్రాజెక్టు అధికారిణి అనురాధ ఆదేశించారు. సోమవారం నరసన్నపేట ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కార్య కర్తలు భాగస్వామ్యంతో మాదకద్రవ్య నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత మహిళా పోలీస్ పర్యవేక్షిస్తారని తెలిపారు.

## డీఎస్సీ ఉపాధ్యాయుల బాధ్యతల స్వీకరణ



**జలుమూరు, అక్టోబరు13(వార్త):** ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షలలో విజయం సాధించిన ఉపాధ్యాయులు వారికి కేటాయించిన పాఠశాలలో విధుల్లో పాల్గొన్నారు. సోమవారం జలుమూరు ఎంఆర్సీ కార్యాలయంలో డీఎస్సీ ద్వారా ఎంపికైన స్వాతి, జ్యోతి తన నియామక పత్రాలను ఎంఈఓ బమ్మిడి మాధవరావు, ప్రసాద్ రావులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546